క్లుప్తంగా

బీజేపీతోనే సుస్థిర పాలన



సిరికొండ: దేశంలో బీజేపీ ప్రభుత్వ పాలనలోనే సుస్థిరమైన పాలన అందుతోందని బీజేపీ సీనియర్ నాయకుడు కోటపాటి నరసింహం నాయుడు తెలిపారు. మండలంలోని కొండూరు, పెద్దవాల్‌గోట్, పోతునూర్ గ్రామాల్లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నాయకులు అనిల్ కుమార్, గంగారెడ్డి, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మన్‌కు సన్మానం



సుభాష్‌నగర్: నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన ముప్ప గంగారెడ్డి (ఎంజీఆర్)ని మార్కెట్‌యార్డులోని హమాలీ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. శుభాకాంక్షలు తెలియజేశారు.

నవంబర్ 10,11 తేదీల్లో పోటీలు

నిజామాబాద్‌నాగారం: ఖైసర్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని నవంబర్ 10, 11 తేదీల్లో జిల్లాలో పెద్ద ఎత్తున అథ్లెటిక్స్ నిర్వహిస్తున్నట్లు అకాడమీ కార్యదర్శి సయ్యద్‌ఖైసర్ శుక్రవారం తెలిపారు. ఈ పోటీలు జిల్లా కేంద్రంలోని నాగారం రాజారాం స్టేడియంలో జరుగుతాయన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన



నిజామాబాద్‌నాగారం: 12వ బెటాలియన్ ఆధ్వర్యంలో ఎన్‌సీసీ క్యాడెట్లకు శుక్రవారం నాగారంలోని రాజారాం స్టేడియంలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అగ్నిమాపక శాఖాధికారి నర్సింగ్‌రావు ఆధ్వర్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.

అభినందనలు



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీలో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవాల సందర్భంగా గురువారం (26న) ఒక రోజు జాతీయ సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌ను విజయవంతంగా పూర్తి చేసిన సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ, జువాలజీ విభాగాధిపతి డాక్టర్ ప్రసన్నశీలను రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.యాదగిరి శుక్రవారం తన కార్యాలయంలో శాలువాతో సత్కరించి అభినందించారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి

నిజామాబాద్ రూరల్: తిరుపతి లడ్డూ వివాదంపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని విశ్వహిందూ పరిషత్ విభాగ్ ప్రముఖ్ తుమ్మల కృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని ఆయన మాట్లాడారు.. 30న ఎన్టీఆర్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు దినేష్ ఠాకూర్, జిల్లా కార్యదర్శి గాజుల దయానంద్, ధాత్రిక రమేష్, శేఖర్, రాంప్రసాద్, సతీష్, తదితరులున్నారు.

ప్యాడ్లు, పెన్నులు, పండ్ల పంపిణీ



నిజామాబాద్‌నాగారం: జాతీయ గణాంక కార్యాలయం నేషనల్ శాంపిల్ సర్వే ఉప ప్రాంతీయ కార్యాలయ(నిజామాబాద్) ఉద్యోగులు స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బాలసదన్‌లో పరిశుభ్రంగా లేకపోతే కలిగే నష్టాల గురించి పిల్లలకు తెలిపారు. పిల్లలకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పండ్లు పంపిణీ చేశారు. సీనియర్ స్టాటిస్టికల్ ఆఫీసర్స్ ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

దంత వైద్యపరీక్షలు



మోపాల్: మండల కేంద్రంలోని మోపాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శీను నాయక్ డెంటల్ ఆస్పత్రి ఆధ్వర్యంలో శుక్రవారం దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యుడు కృష్ణమోహన్ విద్యార్థులను పరీక్షించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు, టూత్‌పేస్టులు అందజేశారు. దంత పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు చేశారు.

బాపూజీ ఆదర్శనీయుడు

తెలంగాణవాది, ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని శుక్రవారం అర్బన్, రూరల్ నియోజకవర్గ పరిధిలో పలుచోట్ల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. బాపూజీ ఆదర్శనీయుడని, ఆయన ఆశయాల కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. బాపూజీ క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొనడమే కాకుండా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తొలి, మలి దశ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి, ఎందరికో స్ఫూర్తి కలిగించిన వ్యక్తి అని కొనియాడారు. – సాక్షి నెట్‌వర్క్



వినాయక్‌నగర్‌లో బాపూజీకి నివాళులర్పిస్తున్న పద్మశాలి సంఘం సభ్యులు



పోలీస్ కమిషనరేట్‌లో..



డీఐజీ ఆఫీస్‌లో ..



శ్రీమహాలక్ష్మి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో..



సిరికొండలో..



జిల్లా కేంద్ర గ్రంథాలయంలో..



అన్సాన్‌పల్లి గ్రామంలో..



ధర్పల్లిలో..



జక్రాన్‌పల్లిలో..



డిచ్‌పల్లి ఆదర్శ పాఠశాలలో..

క్రీడలతో మానసిక ఉల్లాసం

డిచ్‌పల్లి: క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని నెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం మిట్టాపల్లి గ్రామ ఉన్నత పాఠశాలలో అండర్–16 నెట్‌బాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అనంతరం మొదటి స్థానంలో నిలిచిన మిట్టాపల్లి, రెండో స్థానంలో నిలిచిన తిర్మన్‌పల్లి హైస్కూల్, మూడో స్థానంలో నిలిచిన అభ్యాస స్కూల్ విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రధానోపాధ్యాయులు సునీల్‌కుమార్, సెక్రటరీ రమేష్, తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు ప్రదానం చేస్తున్న వెంకటేశ్వరరావు

నిద్రాను ఏర్పాటు చేయండి



డిచ్‌పల్లి: హైడ్రా తరహాలోనే నిజామాబాద్‌లో నిద్రాను ఏర్పాటు చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం డిచ్‌పల్లిలో ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో అనేక చెరువులు, కుంటలు, కాలువల భూములు కబ్జాలకు గురయ్యాయన్నారు. అక్రమంగా భూ కబ్జాదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, సంపన్న వర్గాల వారు ప్రభుత్వ, ఇరిగేషన్ భూములను ఆక్రమించి వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి ప్రభుత్వ ఆస్తులను, భూములను కాపాడాలన్నారు. సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి జేపీ గంగాధర్, పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు వాసరి సాయినాథ్, తదితరులు పాల్గొన్నారు.

బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలి



నిజామాబాద్‌అర్బన్: నోటిఫికేషన్లు ఇచ్చి బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో పీడీఎస్‌యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో పేపర్‌లీకేజీలు జరిగాయని, వాటిపై ఎంక్వైరీ కమిటీలు కూడా వేశారు కానీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని గుర్తు చేశారు. గతంలో జరిగిన అక్రమ నియమాకాలను రద్దు చేయాలన్నారు. పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు వనమాల సత్యం, ఉపాధ్యక్షుడు బండమీద నర్సయ్య, పీడీఎస్‌యూ నాయకులు మనోజ్, రవీందర్ పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి



నిజామాబాద్‌సిటీ: మెడికల్ రంగంలో విధులు నిర్వహిస్తున్న మెడికల్ రిప్రజెంటేటివ్‌లకు ఉద్యోగ భద్రత కల్పించాలని యూనియన్ నేతలు ఎంపీ ధర్మపురి అరవింద్‌ను కలిసి విన్నవించారు. అలాగే పని గంటలు నిర్దేశించడం, అకారణంగా ఉద్యోగం నుంచి తొలగించే చర్యలు నియంత్రించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. శుక్రవారం జిల్లా కేంద్రానికి వచ్చిన ఎంపీని టీఎంఎస్‌ఆర్‌యూ ప్రతినిధులు కలిశారు. వారి సమస్యలను ఎంపీకి విన్నవించారు. విధినిర్వహణలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర కార్మిక మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. నేతలు శ్రీనివాస్ రాజు, లక్ష్మీకాంత్, శ్రీనివాస్, సంపత్, సంతోష్, గంగామోహన్, శ్రీకాంత్, నరేందర్, సతీష్ పాల్గొనారు.

వర్సిటీ భూముల కబ్జాలను అరికట్టాలి



నిజామాబాద్ సిటీ: తెలంగాణ యూనివర్సిటీ భూ కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్న అధికారులను సస్పెండ్ చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) నగర కార్యదర్శి ముస్కె సుధాకర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. గత కాంగ్రెస్ ప్రభుత్వం యూనివర్సిటీకి 574 ఎకరాల భూములను కేటాయించిందని తెలిపారు. వీటిలో 54 ఎకరాలను కాజేయాలని చూశారని, ఆనాటి మంత్రి సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ప్రసాద్ అరికట్టారని గుర్తుచేశారు. ఈ భూములపై కొందరు రియల్ వ్యాపారులు కోర్టుకు వెళితే ఈ భూములు యూనివర్సిటీకే చెందుతాయని తీర్పునిచ్చిన విషయం గుర్తుచేశారు. అయితే యూనివర్సిటీలోని కొందరు అధికారులు ఈ భూములను అన్యాక్రాంతం చేసేవారికి సహకరిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ పెద్దలు జోక్యం చేసుకొని యూనివర్సిటీ భూములను కాపాడాలని కోరారు. నాయకులు మురళి, సంధ్యారాణి, విఠల్, గంగాధర్, సాయిబాబా పాల్గొన్నారు.

మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు కేటాయించాలి

నిజామాబాద్‌అర్బన్: తెలంగాణలో మాదిగల జనాభాకు అనుగుణంగా 12 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ జిల్లాల వారీగా వర్గీకరణ అమలు చేయాలని మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు పిడమర్తి రవి డిమాండ్ చేశారు. శుక్రవారం మాదిగల మేలుకొలుపు యాత్రలో భాగంగా నిజామాబాదు రైల్వే కమాన్ వద్ద బాబూజగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాల వేసి మాట్లాడారు. వర్గీకరణ వెంటనే చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు బరికుంట శ్రీనివాస్ మాదిగ, నాయకులు విజయ్ మాదిగ, ప్రశాంత్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు



మాట్లాడుతున్న పిడమర్తి రవి

డీఎస్సీ-2008 అభ్యర్థులకు అభినందన

నిజామాబాద్‌అర్బన్: ఎస్జీటీలుగా ఎంపికైన డీఎస్సీ–2008 అభ్యర్థులను తెలంగాణ పీఆర్‌టీయూ శాఖ ఆధ్వర్యంలో అభినందించారు. శుక్రవారం డీఈవో కార్యాలయంలో ధ్రువపత్రాల పరిశీలనకు వచ్చిన వారిని సంఘం జిల్లా అధ్యక్షుడు కృపాల్ సింగ్ కలిసి అభినందించారు.

సంక్షిప్తం

డిచ్‌పల్లి ఇన్‌చార్జి ఎంఈవోగా శ్రీనివాస్‌రెడ్డి

డిచ్‌పల్లి: డిచ్‌పల్లి ఇన్‌చార్జి ఎంఈవోగా జెడ్పీహెచ్‌ఎస్ యానంపల్లి హెడ్మాస్టర్ కేఎల్ఎస్ శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. కాంప్లెక్స్ ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డిని సన్మానించారు. సంధ్య నాయక్, సుశీల్, గంగారాం, ఆనంద్, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, భాగ్యలక్ష్మి తదితరులున్నారు.

ఇన్‌చార్జి ఎంఈవోకు ఘన సన్మానం

ధర్పల్లి: మైలారం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.రమేష్ కుమార్ ధర్పల్లి మండల ఇన్‌చార్జి ఎంఈవోగా నియమితులైన సందర్భంగా మైలారం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. శుభాకాంక్షలు తెలియజేశారు. వీడీసీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంఈవో గేమ్‌సింగ్‌కు..

మోపాల్: మోపాల్ ఎంఈవోగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన గేమ్ సింగ్‌ను మంచిప్ప జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. పీఆర్‌టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రవీంద్రకుమార్, దేవదాస్, జిల్లా మాజీ ప్రధానకార్యదర్శి వెంకటేశ్వర్ గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిజామాబాద్‌అర్బన్: నాగారం 300 క్వార్టర్స్‌లోని జీపీఎస్ జెండాగల్లీ పాఠశాల నుంచి ఇటీవల జీపీఎస్ కోటగల్లీ పాఠశాలకు బదిలీపై వెళ్లిన హెచ్‌ఎం రామచందర్ గైక్వాడ్, స్కూల్ అసిస్టెంట్లుగా ప్రమోషన్‌పై వెళ్లిన నరేష్, కవితలను నగర మేయర్ సన్మానించారు. శుక్రవారం జీపీఎస్ జెండాగల్లీ పాఠశాల ఆవరణలో కార్యక్రమం నిర్వహించారు. హెడ్మాస్టర్ వాసుదేవరావు, విద్యార్థులు పాల్గొన్నారు

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ఇందల్వాయి: ఎల్లారెడ్డిపల్లెకి చెందిన యువకుడు గుర్రాల ప్రశాంత్ కొద్ది రోజుల క్రితం మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులకు ఏఎంసీ మాజీ చైర్మన్ కె.నాగేష్ రెడ్డి తనయుడు వికాస్ రెడ్డి శుక్రవారం పరామర్శించి రూ.25 వేల నగదు సహాయాన్ని అందించారు. నాయకులు సుధాకర్, కర్నం మోహన్, ఆశిష్, బద్దం రెడ్డి తదితరులున్నారు.

బల్దియా ముందు యువకుడి నిరసన

నిజామాబాద్ సిటీ: తమ కాలనీ అపరిశుభ్రంగా ఉందని, పారిశుద్ధ్య కార్మికులు రావడం లేదంటూ అనిల్ అనే వ్యక్తి వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. తాను 40వ డివిజన్‌లో నివసిస్తున్నానని, మున్సిపల్ కమిషనర్ వచ్చి సమస్య పరిష్కరించాలని శుక్రవారం ఉదయం కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టాడు. గంట సేపు కూర్చుని నిరసన వ్యక్తం చేశాడు. చివరకు ఉద్యోగులు వచ్చి నచ్చచెప్పడంతో వెనుదిరిగాడు.

దుర్గామాత మండప నిర్మాణానికి భూమిపూజ

మోపాల్: మండలంలోని బాడ్సి గ్రామంలో దేవి నవరాత్రుల సందర్భంగా దుర్గామాత మండప నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ చేశారు. ఈసందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. అక్టోబర్ 3 నుంచి 13 వరకూ ప్రతిరోజూ నిర్దేశించిన మేరకు కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు అరికెల వీణ్, శ్రీకాంత్, మహిపాల్‌రెడ్డి, తమ్మల రాజు, జగదీష్‌రెడ్డి పాల్గొన్నారు.

హిందూ యువసేన యూత్ ఆధ్వర్యంలో..

నిజామాబాద్ రూరల్: నగరంలోని ఎల్లమ్మగుట్ట హిందూ యువసేన యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం దుర్గామాత మండపానికి భూమి పూజ నిర్వహించారు. యూత్ నాయకులు శ్రావణ్, సాయి, సందీప్, సతీష్, రాహుల్, ఉత్సవ నిర్వాహకులు పాల్గొన్నారు.

1న సాయిబాబా ఆలయంలో వేలంపాట

నిజామాబాద్ రూరల్: మాధవనగర్ సాయిబాబా ఆలయంలో భక్తులు కొట్టిన కొబ్బరికాయలను పోగు చేయడానికి అక్టోబర్ 1న ఉదయం 11 గంటలకు బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో శ్రీరాం రవీందర్ గుప్తా శుక్రవారం తెలిపారు. వేలం పాటలో పాల్గొనే వారు రూ.5 వేలు కట్టి పాల్గొనాలన్నారు.

కాంగ్రెస్ హయాం సంక్షేమానికి స్వర్ణయుగం



మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నిజామాబాద్‌రూరల్ : కాంగ్రెస్ పార్టీ హయాంలో సంక్షేమానికి స్వర్ణయుగంలా పాలన కొనసాగుతోందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి అన్నారు. శుక్రవారం నగర పరిధిలోని ఖానాపూర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2014కు ముందు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పనులే ఖానాపూర్‌లో ఇప్పటికి కొనసాగుతున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలనలో ప్రజాప్రతినిధులంతే ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తూ కమీషన్ల కోసం ఆశపడ్డారని ఆరోపించారు. రూరల్ పరిధిలోని అన్ని డివిజన్లను, గ్రామాలను అభివృద్ధి చేసే బాధ్యత తనదని చెప్పారు. నగర మేయర్ నీతూకిరణ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్‌గౌడ్, 1వ డివిజన్ కార్పొరేటర్ కోర్వ లలిత, సహకార సంఘం చైర్మన్లు దాసరి శ్రీధర్, కొలాస్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రసాభాసగా ఇందల్వాయి సొసైటీ సమావేశం

ఇందల్వాయి : స్థానిక రామాలయంలో శుక్రవారం నిర్వహించిన ఇందల్వాయి సొసైటీ మహాజన సభ రసాభాసగా మారింది. పాలకవర్గ సభ్యులు సిబ్బందితో కుమ్మక్కై అవినీతికి పాల్పడుతున్నారని రైతులు ఆగ్రహించారు. రైతుల పేరుపై అక్రమ రుణాలు తీసుకున్నారని, రుణమాఫీ పథకంలో రైతుల వివరాలు ఆన్‌లైన్‌లో సరిగా పొందుపర్చలేదని ఆరోపించారు. సీఈవో, చైర్మన్‌లపై డీసీవోకి ఫిర్యాదు చేసిన డైరెక్టర్లు అవినీతిని నిగ్గు తేల్చకుండా డబ్బులకు తలొగ్గారని విమర్శించారు. రైతులు ఆందోళన చేస్తున్న విషయం తెలుసుకున్న పోలీసులు సమావేశం వద్దకు చేరుకున్నారు. అనంతరం చైర్మన్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. సొసైటీలో అక్రమాలు జరగలేదని, రైతులు వదంతులను నమ్మవద్దని అన్నారు. సిబ్బంది తప్పిదాలు చేసిన మాట వాస్తవమేనని అన్నారు.

రసీదులు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలి

ఖలీల్‌వాడి: బార్లలో ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలు వసూలు చేయడం వల్ల వినియోగదారులు మోసపోతున్నారని, రసీదులు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని ఇందూరు కన్స్యూమర్ వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు వీఎస్ వర్మ డిమాండ్ చేశారు. ఈ విషయమై శుక్రవారం జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ కె.మల్లారెడ్డికి వినతి పత్రం అందించారు. వర్మ మాట్లాడుతూ.. అధిక ధరలు, నాసిరకం మద్యంపై వినియోగదారులు కోర్టులో ఫిర్యాదు చేయడానికి ప్రధాన సాక్ష్యాధారం అయిన రసీదులను రిటైల్, బారు షాపు నిర్వాహకులు ఇవ్వడం లేదన్నారు. చర్యలు తీసుకోవాలని ఈఎస్‌కు వినతిపత్రం అందించినట్లు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సందు ప్రవీణ్, సంయుక్త కార్యదర్శులు మహాదేవుని శ్రీనివాస్ ఉన్నారు.



వినతి పత్రం అందిస్తున్న వెల్ఫేర్ సొసైటీ సభ్యులు

పిల్లలను సంస్కరించే బాధ్యత తల్లిదండ్రులదే

సుభాష్‌నగర్: పిల్లలను సంస్కరించే బాధ్య త తల్లిదండ్రులదేనని రాష్ట్ర సేవికా సమితి జిల్లా బౌద్ధిక్ ప్రముఖ్ శుభ పేర్కొన్నారు. శుక్రవారం భారత మాత భజన్ పరివార్ ఆధ్వర్యంలో నగరంలోని శివాజీనగర్ మున్నూరుకాపు కల్యాణ మండపంలో గోల్ హనుమాన్ ప్రఖండ భజన మండలి సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఛత్రపతి శివాజీని తయారు చేసింది తన తల్లి జిజియామాత అని, స్వామి వివేకానందను రూపుదిద్దింది కూడా ఆయన తల్లేనని చెప్పారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ భజన మండలి పేరుతో వేలాదిమందిని ఒక కుటుంబంగా మార్చిన ఘనత సుబ్బారావుకు దక్కుతుందన్నారు. భారతమాత భజన మండలి వ్యవస్థాపకుడు వైట్ల సుబ్బారావు, మేఘ సుబేదార్, పోతు గణేష్, పొల్కం గంగకిషన్, రవి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా బౌద్ధిక్ ప్రముఖ్ శుభ

'ఉత్సవాలకు రావడం సంతోషంగా ఉంది'



నిజామాబాద్‌నాగారం: భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన మహనీయులు స్వామి వివేకానంద అని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జిల్లా క్రీడాశాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. యువజనోత్సవాలకు రావడం సంతోషంగా ఉందన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, ఓడిన వారు గెలవడానికి ప్రయత్నించాలన్నారు. అధికారులు ముత్తెన్న, శైలి, తదితరులు పాల్గొన్నారు.

జూడాల నిరసన



నిజామాబాద్‌నాగారం: ప్రభుత్వ జూనియర్ డాక్టర్ల సంఘం ఆధ్వర్యంలో జూడాలు శుక్రవారం రాత్రి నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జూడాల సంఘం జిల్లా కార్యదర్శి డాక్టర్ జితిన్ మాట్లాడుతూ..కోల్‌కత్తా అత్యాచార బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆస్పత్రుల్లో రక్షణ చర్యలు చేపట్టాలన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	200
	(కిలోకు)	లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	78,400	వెండి (కిలో)	94,500
22 క్యారెట్స్	72,335	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్ రిటైల్		హోల్‌సేల్ రిటైల్
టమాట	35 50	గాజరుగడ్డ	50 80
బెండకాయ	40 60	పచ్చిమిర్చి	25 50
జీరకాయ	60 90	దోసకాయ	40 60
దొండ	40 60	ఆలుగడ్డ	40 60
జీర్నిను	60 90	గోబిగడ్డ	25 40
కాకరకాయ	40 80	గోబిపువ్వు	60 80
వంకాయ	40 60	బీట్‌రూట్	45 75
పాలకూర	50 90	కరివేపాకు	50 75
మెంతికూర	90140	చామగడ్డ	50 75
కొత్తిమీర	60 90	గోరుచిక్కుడు	50 80
పుదీనా	60 90	చిక్కుడుకాయ	50 80
క్యాప్సికం	60 90		

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	దేవర పార్ట్-1 (తెలుగు)-9.10 12.20 3.40 7.00 10.20
స్క్రీన్-2	దేవర పార్ట్-1 (తెలుగు)- 1.30 7.30 10.40
స్క్రీన్-3	సత్యం సుందరం(తెలుగు)- 12.35 4.00 7.20 10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	దేవర పార్ట్-1(తెలుగు)- 11.15 2.50 6.25 10.00
స్క్రీన్-3	మత్తువదలరా-02(తెలుగు)-12.30 3.00 6.00 9.00
స్క్రీన్-4	సత్యం సుందరం (తెలుగు) - 11.00 2.40 6.20 10.00
లలితామహల్	దేవర పార్ట్-1(తెలుగు)
దేవి	సత్యం సుందరం (తెలుగు)
నటరాజ్	దేవర పార్ట్-1(తెలుగు)
విజయ్	దేవర పార్ట్-1(తెలుగు)